



వన్యమృగాల పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఎస్ఆర్ఎం చైతన్య స్కూల్లో జరిగిన జంగిల్ బుక్, జంతువులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కందుకూరు డిప్యూటీ డిఇఒ ఎం వెంకట జానకిరామ్, ఎంఈఓలు కే సుబ్బారెడ్డి, బి అయే బాబు పాల్గొన్నారు. డిప్యూటీ డిఇఓ ఎం. వి జానకిరామ్ మాట్లాడుతూ వన్యప్రాణులు లేనిదే మనిషికి మనుగడలేదన్నారు. అందువల్ల వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంఇఒకె సుబ్బారెడ్డి మాట్లాడుతూ వన్యమృగాల ఆవశ్యకత గురించి వేషధారణ ద్వారా చెప్పడం నిజంగా ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఎస్ఆర్ఎం చైతన్య హై స్కూల్ యాజమాన్య బందానికి అభినందనలు తెలిపారు. దాదాపు 100 మంది పైగా విద్యార్థులు సింహాలు, పులులు, జిరాఫీలు, చిలుకలు, కుందేలు, కంగారు, కోతి, జింకలు వివిధ రకాల వేషధారణలతో ఆకట్టుకున్నారు.స్కూల్ క్యాంపస్ లోనే అడవి లాంటి నిర్మాణమును తయారుచేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డిఇఒ వెంకట జానకిరామ్

ఎడతెరపిలేని వర్షం..!

'ఫెంగల్'తో జిల్లాలో రోజంతా వర్షం - ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

ఫెంగల్ తుపాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయి. శనివారం ఉదయం నుంచి రోజంతా వర్షం పడుతూనే ఉంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల నారుముళ్లులోకి వర్షపునీరు చేరింది. ఫెంగల్ కారణంగా సగటున 10.1 మి.మి వర్షపాతం నమోదైంది. వెంకటాచలం, ఇందుకూరుపేట, దగదర్తి, బోగోలు, బుచ్చిరెడ్డిపాలెం, కందుకూరు, కావలి, ఉలవపాడు మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజలను ఎక్కడికక్కడ అప్రమత్తం చేశారు. కలెక్టర్ ఓ ఆనంద్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేశారు. మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి ప్రజలకుఅండగా నిలవాలని ఆదేశించారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు వరి నారుమళ్లు నీటమునిగాయి. రబీ సీజన్ను పురస్కరించుకుని మండలంలో 20-25 వేల ఎక రాలలో రైతులు వరిసాగు చేపడుతున్నారు. ఈ మేరకు ఇప్పటికే 50 శాతంపైగా వరి నాట్లు, నారుమడులు సిద్ధం చేశారు. ఎకరాకు రూ. 15-20 వేల వర కు ఖర్చు చేశారు. తుఫాన్ ప్రభావంతో కుండ పోతగా వర్షాలు కురుస్తుండడంతో నార్లు పూర్తిగా మునిగాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

గిరిజనుల గుడిసెల్లోకి నీరు..

మండలంలోని కోడూరు పంచాయతీ కాలువ కట్టపై నివాసం ఉంటున్న చల్ల యానాదుల గుడిసెల్లోకి వర్షపునీరు చేరింది. కాలువ కట్టపై సుమారు 20 గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయి. ఎడతెరపిలేని వర్షం కురుస్తుండడంతో వరద నీరు గుడిసెల్లోకి చేరాయి.దీంతో వారంతా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వర్షాల కారణంగా పిల్లలు పెద్దలు మూడు రోజుల నుంచి పస్తులతో ఇబ్బందులు పడుతున్నారు. ఓవైపు తుఫాన్ ప్రభావం, మరోవైపు ఆకలి వెరసి గిరిజనులు అనేక బాధలు పడుతున్నారు. సంబంధిత శాఖల ఉన్నతాధికారులు దుర్భస్థితిలో కొట్టుమిట్టడుతున్న గిరి జనులను ఆదుకోవాల్సిన అవసరముంది.

స్తంభించిన జనజీవనం

ఫెంగల్ తుపాన్ ప్రభావంతో ఎడతెరిపి లే కుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించింది. జోరు వర్షాలకు మండలంలోని నిరుపేదల జీవన పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పేదలకు కూలి పనులు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని మ ల్లికార్జునపురం, వెంకన్నపాలెం, విలుకానిపల్లి, కోడూరు తదితర పంచాయతీల్లో గిరిజనులు, చల్లా యా నాదుల కుటుంబాలు అధిక సంఖ్యలో ఉన్నాయి. వారంతా ఈ వర్షాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కోడూరు తీరంలో అలల ఉధృతి

ఫెంగల్ తుపాన్ ప్రభావం సముద్ర తీర ప్రాంతాల్లో కనిపిస్తోంది. అలలు ఉవెత్తున ఎగసి పడుతున్నాయి.దీంతో తీర ప్రాంతవాసులు బిక్కుబిక్కు మంటున్నారు. భారీ వర్షా లకు లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. రోడ్లపై నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రెవెన్యూ, పోలీసు శాఖలు అప్రమత్తమయ్యాయి.

గుడ్లూరు : ఫెంగల్ తుపాన్ కారణంగా గుడ్లూరులో శనివారం వేకువ జాము నుంచి జల్లులు జల్లులుగా మోస్తరు వర్షం కురిసింది. వర్షానికి తోడు ఈదురుగాలలు వీయడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కూరగా యలు, పత్తి, మామిడి తోటలకి మేలు చేకూర్చుతుందని రైతులు భావిస్తున్నారు. రాళ్లపాడు రిజర్వాయర్‌కు భారీగా నీరు చేరడంతో దాని ఆయకట్టు పరిధిలో ఉన్న గుడ్లూరు మండలంలో వరి నాట్లు ప్రారంభించారు. గుడ్లూరులోని ప్రధాన చెరువులైన పెద్ద చెరువు, చిన్న చెరువుకి పూర్తిస్థాయిలో వర్షపు నీరు చేరకపోవడంతో చెరువుల కింద వరి సాగు చేపట్టాలా వద్దు అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు పూర్తి స్థాయిలో నిండితే నాట్లు వేసుకోవచ్చని రైతులు భావిస్తున్నారు.



తోటపల్లి గూడూరు మండలంలో నీటమునిగిన నారుమళ్లు

ఆందోళన చెందొద్దు.. అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

ఫెంగల్ తుపాన్ ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారు. అదే సమయంలో ప్రజలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. శనివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయం నుంచి భారీ వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో సమానంగానే ఉన్నాయని ,భారీ వర్షాలు కురుస్తున్నందున అన్నమయ్య జిల్లా నుంచి సోమశిల జలాశయానికి వరద ప్రవాహం పెరిగితే పరిస్థితిని బట్టి నీటి విడుదలకు నిర్ణయం తీసుకోవాలన్నారు. పెన్నానది పరివాహక ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రెవెన్యూ అధికారులందరూ ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఆత్మకూరు, కావలి, నెల్లూరు ఆర్‌డిఒలు సోమశిల ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సోమశిల నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తుండాలన్నారు. సోమశిల ఎస్ఇ, ఈఈలు తమ సిబ్బందిని అందరిని అందుబాటులో ఉంచుకోవాలని, జలాశయంలో నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. తీరప్రాంత గ్రామాలు, పెన్నాపరివాహక ప్రాంతాల పరిధిలోని అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని తహాశీల్దార్లను ఆదేశించారు.నెల్లూరు కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌తో సమన్వయం చేసుకుని ప్రజలకు సహాయం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు ఎక్కడైనా ముంపునకు గురైతే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఇప్పటివరకు తుపాను ప్రభావం వల్ల ఎలాంటి నష్టం వాటిల్లలేదని కలెక్టర్ చెప్పారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ టెలీకాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, జిల్లాస్థాయి అధికారులు, ఆర్డీవోలు, సోమశిల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఓ ఆనంద్

సంక్షోభంలో విద్యుత్ రంగం : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న 2014-2019 మధ్య కాలంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్రంలో విద్యుత్ రంగం పెను సంక్షోభంలో కూరుకుపోయిందని, అందుకు ప్రధాన కారకుడు చంద్రబాబు అని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో విద్యుత్ ఛార్జీలు పెంపుదల చేయనని, ట్రూ ఆఫ్ ఛార్జీలు ఎత్తి వేస్తామంటూ ఆర్భాటంగా హామీలు ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ రంగంపై విడుదల చేసిన శ్వేతపత్రంలో పచ్చి అబద్దాలు చెప్పారన్నారు. ప్రజలను మోసం చేయడంలో బ్రాండ్ అంబాజిడర్ ఎవరంటే చంద్రబాబునాయుడు అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఒక అబద్దాల ప్రభుత్వమన్నారు. విఫలమైన ప్రభుత్వంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించి మోసగించారన్నారు.దీపావళి పండుగ కానుకగా విద్యుత్తు చార్జీలు పెంపుదల చేసి వసూళ్లు చేయడమే కాకుండా మరో మారు సుమారుగా రూ.9412 కోట్లు విద్యుత్ ఛార్జీల వసూళ్లకు రంగం సిద్ధం చేసి ప్రజలపై పెను భారాన్ని మోపారని విమర్శించారు.ప్రజలు ఒక్కసారి ఆలోచన చేస్తే రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5,6 మాసాల్లోనే రెండు సార్లు ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి అదనంగా నగదు వసూళ్ళు చేసేందుకు రంగం సిద్ధం చేసిందని అర్థమవుతుందన్నారు.చంద్రబాబు నాయుడు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ప్రజలపై రూ. 90వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడిందన్నారు.రాష్ట్రంలో గాడి తప్పిన పాలనతో ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ పరిస్థితుల్లో మరోసారి విద్యుత్ ఛార్జీల మోత సరికాదని, తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'మాలకొండ'లో ఎంఎల్ఎ 'ఇంటూరి' పర్యటన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మాలకొండలో శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు .ఆలయ మర్యాదలతో స్వాగతం ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ ఇఒతో ఆలయంలో జరుగుతున్న అభివద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, తదితర అంశాలపై చర్చించారు. మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంఎల్ఎ ఆదేశించారు. అన్నదాన సత్రం వద్ద భక్తులకు అందుతున్న భోజన సదుపాయాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు స్వయంగా భోజనాలు వడ్డించారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు ఉన్నారు.



మాలకొండలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హెచ్ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్.ఎస్.ఎస్, మహిళా సాధికార విభాగాలు సంయుక్తంగా హెచ్ఐవి నివారణపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. డిసెంబర్ 1న ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులలో ప్రతి సంవత్సరం అవగాహన కల్పిస్తారు. ఈ నేపథ్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ మాట్లాడుతూ హెచ్ఐవిపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ ఐ. అనూష మాట్లాడారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు ర్యాలీ చేపట్టారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, మహిళా సాధికార విభాగం అధ్యక్షురాలు షేక్ షానాజ్ బేగం, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు పాల్గొన్నారు.

కామేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యుత్ భవన్‌లో కీర్తిశేషులు ఎస్.ఎ.ఎస్. కామేశ్వరరావు(శ్రీమాన్ ఆదిభట్ల సూర్య కామేశ్వరరావు) 51 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఈ వి.విజయన్ ఎస్.ఎ.ఎస్ కామేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఎస్ఇ ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులలో వెలుగులు నింపి ఆత్మబలిదానము చేసుకున్న కామేశ్వరరావు విద్యుత్ ఉద్యోగులలో వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ ఏ. సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అకౌంట్ ఆఫీసర్ విజిత ,అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ నాగమణి, వెంకటేష్, పర్సనల్ ఆఫీసర్ సురేష్ , 327 యూనియన్ రీజనల్ సెక్రటరీ తలమంచి శ్రీనివాసులు ఉన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :

గుడ్లూరు మండలంలోని తేట్టు .పొట్లూరు గ్రామాల్లో ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 5:30 నుండి ప్రారంభించారు. మిగిలిన గ్రామాల్లో మొత్తం 95% పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పి

ఫెంగల్ తుపాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.పి. జి. కష్ణకాంత్ హెచ్చరికలు జారీ చేశారు. శనివారం మీడియాతో ఎస్పి మాట్లాడుతూ ఫెంగల్ తుఫాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో జిల్లా పోలీసు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్ లో సహాయక చర్యల ప్రత్యేక బందాలను సిద్ధంగా ఉంచి, పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు. పోలీసు శాఖ, రెవిన్యూ , ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వర్షాల దష్ట్యా ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24-7 అందుబాటులో ఉండాలన్నారు.అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ - 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9392 903413 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.



ఎస్పి కృష్ణకాంత్

మౌలిక వసతులు కల్పిస్తాం..

ప్రజాశక్తి-నెల్లూరు

పన్నుల ద్వారా ప్రజలు చెల్లించే ప్రతి పైసాను తిరిగి ప్రజల మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.శనివారం నగరపాలక సంస్థ కార్యకలాపాలపై కార్యాలయ ఆవరణలో మంత్రి నారాయణ, కమిషనర్ సూర్య తేజతో కలిసి సమీక్ష నిర్వహించారు. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ వివిధ రూపాల్లో పన్నుల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టరాదని, అభివద్ధికి పన్నుల వసూళ్లు అవసరమనే విషయాన్ని ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల్లోని ప్రజలు పన్నుల ద్వారా చెల్లించే ప్రతి పైసాను తిరిగి వారి మౌలిక అవసరాల కోసమే వినియోగిస్తామన్నారు. అప్పుడే అభివద్ధికి ఆస్కారం ఉంటుందని, నిజమైన ప్రజాసేవకి అర్థం ఇదేనన్నారు. 37 పార్కులకు సంబంధించిన అభివద్ధి ప్రణాళిక అమలులో ఉందన్నారు.ఈ సందర్భంగా నగరపాలక సంస్థలో టౌన్ ప్లానింగ్ కు సంబంధించి అనుమతి కొరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తుదారులతో నేరుగా సమావేశం నుంచే మంత్రి మాట్లాడి పరిష్కారానికి కషి చేశారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నారాయణ

తుపాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఫెంగల్ తుపాన్‌ను ఎదు ర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని నెల్లూరు ఆర్‌డిఒ నాగ సంతోష్ అనూష పేర్కొన్నారు. శనివారం ఆమె తహశీల్దార్ టీవీఎం కష్ణ ప్రసాద్ తో కలసి మండలంలోని సముద్ర తీర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుపాన్ ప్రజలు గురించి ఎటువంటి ఆందోళన చెం దాల్సిన పనిలేదన్నారు. వాతావరణ శాఖ రెడ్ అ లర్ట్ ప్రకటించిన నేపథ్యంలోకలెక్టర్ ఆనంద్ ఆదే శాలతో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావం సమసిపోయే వరకు ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటారనిఅనూష తెలిపారు. తుపాన్ కారణంగా ఉ పాధి కోల్పోయిన నిరుపేదలకు, ముఖ్యంగా చల్లా యా నాదులు గిరిజనులు నిత్యావసర సరుకులు పంపిణి చే స్తున్నట్లు చెప్పారు.కోడూరు సముద్ర తీరప్రాంతం లోని రవీంద్రపురం గ్రామం నుంచి 70 గిరిజన కుటుంబాలకు మహా లక్ష్మిపురం హైస్కూల్ లో పునరావాసం కల్పించినట్లు తెలిపారు. పంచాయతీ శాఖ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆహార వసతి కల్పించ డం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆ ర్వోలు లక్ష్మయ్య, రవి, దర్శిని ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ నాగ సతోష అనూష

గర్భిణుల సంపూర్ణ ఆరోగ్యానికి చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో గర్భిణులను గుర్తించడం తోపాటు వారి సంపూర్ణ ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం నమోదు చేసుకోవాలని, అన్ని రకాల పరీక్షలు చేయించి హై రిస్కు కలిగిన వారిని గుర్తించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్ది ప్రభుత్వ వైద్యశాలలో సుఖ ప్రసవం జరిగే వరకు ఆరోగ్య పర్యవేక్షకులు పూర్తి బాధ్యత తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పిలుపు నిచ్చారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్ఒ అధ్యక్షతన " మాతా శిశు మరణాల సబ్ కమిటీ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అక్టోబర్ నెలలలో సంభవించిన 2 మాత మరణాలు , 6 శిశు మరణాలకు గల కారణాలు, లోపాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. గర్భిణులకు ఆరోగ్య రక్షణ కల్పించి ప్రభుత్వ ఆస్పత్రిలో సుఖ ప్రసవం జరిగే వరకు సంబంధిత ఆరోగ్య పర్యవేక్షకులు పూర్తి భాధ్యత వహించాలన్నారు. సమీక్షలో డిఎల్ఏటిఒ డాక్టరు షేక్ ఖాదర్ వలీ, ప్రొఫెసర్ (గైనిక్)జిజిహెచ్ డాక్టరు ఇందిర, డిఐఒ డాక్టరు ఏ ఉమామహేశ్వరి, పిఒ (ఎఫ్ పి సి) డాక్టరు పి ఎల్ దయాకర్, జిజిహెచ్ పిడియట్రీషన్ డాక్టరు చిరంజీవి, జిజిహెచ్ బ్లడ్ బ్యాంక్ డాక్టరు సింధు, డెమో కె కనకరత్నం, డిపిహెచ్ఎన్ఒ జి మంజుల, ఎస్ఒ శ్రీమతి సహన, ఏఎస్ఒ రమేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ పెంచలయ్య

గుండె వ్యాధుల నివారణకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పోతురాజు మిట్ట షాదీ ఖానా లో కందుకూరు ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో మైసూర్ ఫ్రీ మెడికల్ కేర్ వారి గుండె జబ్బుల వైద్య శిబిరం శనివారం నిర్వహించారు .మైసూర్ నుంచి డాక్టర్ హరున్ రషీద్ ఎలాంటి ఆపరేషన్ లేకుండా మందులతో నయం చేసే విధంగా మందులు అందించారు. ఈ అవకాశాన్ని కందుకూరు ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. సుమారు 200 మంది వరకు పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ అందరికీ గుండె పరీక్షలు, రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఆ తర్వాత వారికి మందులు తక్కువ ధరలకు అందించారు. ఈ మెడికల్ క్యాంప్ సహకరించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు ప్రజలకు కందుకూరు ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ క్యాంపులో కందుకూరు ముస్లిం ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు ఎండి నజీర్ ,అధ్యక్షులు షేక్ ముస్తఫా ,సెక్రటరీ షేక్ సన్నాని భాష, కమిటీ సభ్యులు సందాని,ఎజాజ్ అహ్మద్ ,రఫీ హమీద్ పాల్గొన్నారు.





రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో విద్యార్థులు

రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్

నగరంలోని 11వ డివిజన్ సరస్వతీ నగర్‌లో ఉన్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. 3వ తరగతి నుంచి 10 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు క్విజ్, డిబేట్ ,ఉపన్యాసం ఇలా వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు రాజ్యాంగం గురించి వివరించారు. పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎమ్‌డి ఆర్ వేణు, సిఇఒ . ప్రమీల, జి. ఎం. మహదేవ్ , ఈ.డి. బాలు,డి.జి.ఎం. శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం జనవరి 26 1950న అమల్లోకి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో హై స్కూల్ ఇన్‌ఛార్జి మల్లికార్జున, ప్రైమరీ ఇన్‌చార్జ్ ఎం. రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి సుప్రజ, ఎజిఎం సునీల్ పాల్గొన్నారు.

7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న మెగా పేరెంట్ - టీచర్ సమావేశానికి విద్యార్థులు తమ తల్లిదండ్రులను ఆహ్వానించాలని సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు బి శ్రీనివాసులు వసతిగహంలోని విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు ఆహ్వాన పత్రాన్ని తయారుచేసి తల్లిదండ్రులకు పంపి వారిని ఆహ్వానించాలన్నారు. వసతి గహ సంక్షేమ అధికారులు ఫోన్ ద్వారా వసతిగహ పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించాలని ఆదేశాలు జారీ చేశారు.



తీరప్రాంత గ్రామాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

తీర ప్రాంత గ్రామాల్లో 'ఇంటూరి' పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలోని ఉలవపాడు ,గుడ్లూరు మండలాల తీర ప్రాంతంలో శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పర్యటించారు.తుపాన్ దష్ట్యా రామాయపట్నం వద్ద సముద్రం అలల తీవ్రతకు కోతకు గురైన సముద్ర ప్రాంతాన్ని అధికారులు, స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. రామాయపట్నం ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఆయన వెంట గుడ్లూరు తహశీల్దార్ స్వర్ణ, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు ఉన్నారు.

'జనిగర్ల'కు సన్మానం

ప్రజాశక్తి -గుడ్లూరు :రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికైన గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజుని ఎపిటిఎఫ్ నాయకులు స్థానిక విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బిసి వర్గాల అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తామని తెలిపారు.. ఎంఇఒ గోవర్ధన్, ఎపిటిఎఫ్ అధ్యక్షులు శ్రీనివాసులు, జయంతి బాబు బత్తల వెంకటేశ్వర్లు ఆర్ రవీంద్రారెడ్డి జి కొండయ్య ఉన్నారు.

అపోహలను నమ్మొద్దు..



ప్రజాశక్తి-ఉదయగిరి : టిడిపి కుటుంబ సభ్యులు అపోహలకు పోయి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌పై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని, ఆయనపై వస్తున్న అపోహలను నమ్మొద్దని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆనకట్ట ఆధునీకరణ పనుల గురించి వెల్లువెత్తిన వదంతులను నమ్మి శాసనసభ్యులపై గిట్టని వ్యక్తులు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాలు మానుకోవాలన్నారు. అదేవిధంగా టిడిపి కుటుంబ సభ్యులు ఈ పరిణామాన్ని గుర్తించాలని లేనిపోని అవాస్తవాలను నమ్మవద్దని గత ప్రభుత్వంలో ఉదయగిరి ట్యాంక్‌బండ్ ఆధునికరణ పనులు మంజూరయ్యాయని ఆ విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని ఈ పనుల పూర్వపరాలు గుర్తించి టిడిపి కుటుంబ సభ్యులు అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. నూతన కాంట్రాక్టర్‌కు పనులు అప్పగిస్తే అనుభవం లేకపోవడం వల్ల పనుల్లో జాప్యం జరగవచ్చని అందుకే పనులు తొందరగా పూర్తి అయి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే కాంక్షతో పాత కాంట్రాక్టర్‌కే పనులు అప్పగించారని, ఇందులో ఎలాంటి స్వార్థం లేదని, అది ప్రత్యేకంగా టిడిపి కుటుంబ సభ్యులతోపాటు టిడిపిపై బురదజల్లే మిత్రులు కూడా గమనించాలన్నారు. టిడిపి ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటుందని గత ప్రభుత్వం లాగా స్వార్థం చూసుకుని పనులు మధ్యలో ఆపి మరొకరికి అప్పజెప్పదని ప్రజలకు మంచి జరగాలని కోరుకోవడమే తప్ప మిగతా ఆలోచన పార్టీకి కానీ, శాసనసభ్యులకు కూడా లేదని మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. కొందరు పనిగట్టుకొని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్‌పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హితవు పలికారు. పార్టీలోనే ఉంటూ పార్టీపై, శాసనసభ్యులపై బురద చల్లే వారు ఎవరైనా సరే వదిలిపెట్టేది లేదని మరొకసారి హెచ్చరించారు.

'ఉదయగిరి' అభివృద్ధికి సిఎం హామీ




ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరిని ఐదు సంవత్సరాలలో అగ్రగామిగా నిలుపడానికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీనిచ్చారని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ తెలియజేశారు. శనివారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో అమెరికా పారిశ్రామిక వేత్తలైన విమల్ కుమార్ కొలప్ప శ్రీసాయి కిరణ్ కొలవెన్నులను సిఎం చంద్రబాబు నాయుడుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అమెరికా పారిశ్రామిక వేత్తలకు రాష్ట్ర ప్రభుత్వానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారధిగా నిలుస్తూ అమెరికా పారిశ్రామిక వేత్తలతో ఉన్న సంబంధాలను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అనుసంధానం చేస్తూ, రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఎన్‌ఆర్‌ఐల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేందుకు ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ తొలి ప్రయత్నం చేస్తూ రాష్ట్రంలో ఆగ్రో ఫామ్స్ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ చేస్తున్న కృషిని రాష్ట్ర ప్రతినిధులతో పాటు ఉదయగిరి ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

3న విద్యార్థులతో ముఖాముఖి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : విజన్ ఫౌండేషన్ స్థాపించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ద సౌత్ 9 ఆధ్వర్యంలో డిసెంబర్ 3న ఉదయం 9 గంటలకు నెల్లూరు నగరంలోని టౌన్‌హాల్ ప్రాంగణంలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మనపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ నవలా రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు యండమూరి వీరేంద్రనాథ్ వక్తగా పాల్గొంటారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి, జీవితంలో లక్ష్యం ఏర్పరుచుకోవడం, శరీర మానసిక ఆరోగ్యంపై అవగాహనతో పాటు పలు సామాజిక అంశాలపై విద్యార్థులకు తగు సూచనలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదని తెలియజేశారు.

వైసిపి హయాంలో గంజాయి విక్రయాలు



ప్రజాశక్తి-కోవూరు : గత వైసిపి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయాలు జరిగాయని, దాంతో యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారారని టిడిపి జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మండలంలోని తన కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం గంజాయి డ్రగ్స్ నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల రాష్ట్రం గంజాయికి హబ్‌గా మారిందని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు శ్రీలంక లాంటి దేశాలకి నెల్లూరు నుండి సరఫరా జరిగేదని గంజాయి సరఫరాలో కొంతమంది వైసిపి నాయకులు ప్రమేయం ఉండటం వల్ల పోలీసు యంత్రాంగం కూడా ఏమి చేయలేకపోయిందన్నారు. రాష్ట్రంలో పూర్తిస్థాయిలో గంజాయి డ్రగ్స్ కట్టడి చేసేందుకు ఎలైట్ యాంటీ-నార్కోటిక్స్ గ్రూప్ పర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈగల్ అనే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని, దాని ద్వారా రాష్ట్ర స్థాయిలోనూ మరి అన్ని జిల్లాల కేంద్రాల్లో ఈగల్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారని తెలిపారు. అదేవిధంగా 1972 అనే టోల్‌ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేశారని తెలిపారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి పద్మజా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే ఈ సమావేశంలో కొంతమంది అధికారులు గైర్హాజరు కావడంతో ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హాజరు కాని వారికి ఫోన్ చేయమని చెప్పడంతో వారు పింఛన్ పంచుతున్నారని ఎంపిడిఓ తెలియజేశారు. దానికి సమాధానంగా ఎంపిపి మాట్లాడుతూ అది ప్రతినెలా జరిగే కార్యక్రమం అని ఆమె తెలియజేశారు. మళ్ళీ ఇది పునరావృతం కాకుండా సరిచేసుకోవాలని ఆమె తెలియజేశారు. సమావేశంలో విద్య, వైద్య గృహ నిర్మాణం వ్యవసాయం జలవనరులు తాగునీరు పారిశుధ్యం నెట్‌క్యాబ్ తదితర అధికారులు వారివారి శాఖల సమావేశ విషయాలు తెలియజేశారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు డిసెంబర్ ఒకటి ఎయిడ్స్ డేను పురస్కరించుకొని తాళ్లపాలెంలోని రూరల్ హెల్త్ సెంటర్‌లో ఉన్న ఆర్ఫన్స్‌కు నిత్యావసరాలు వితరణ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. బోగోలు మండలం జాతీయ రహదారి పక్కన ఉన్న ముంగమూరు కూడలిలోని ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో ఉన్న అనాథలకు కూడా పండ్లు, బిస్కెట్స్ తదితర ఐటమ్స్‌ను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎఓ, ఆర్ వి రమణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలోని గుంతపాలెంలో మండల టిడిపి కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో ఎంపిడిఓ నాగేశ్వర ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. 1వ తేదీ ఆదివారం సెలవు దినం కనుక నవంబర్ 30న వర్షం వస్తున్న ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. దాంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ బాషా, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, విఎఎ లక్ష్మీలహరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వృద్ధాప్య వితంతు వికలాంగు పెన్షన్లను సచివాలయ సిబ్బంది ఉదయం 6 గంటల నుంచి వర్షం సైతం లెక్కచేయకుండా పెన్షన్లను పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితోపాటు ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలో 91 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ అన్నారు. శనివారం ఉదయం 5 గంటల నుండి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. వాసిలి గ్రామంలో పెన్షన్ల కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొని ఆయన పెన్షన్ పంపిణీ చేశారు. మొత్తం 4871 పెన్షన్లలో 4427 మందికి రూ.1.86 కోట్ల మొత్తం పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-ఉదయగిరి మండలం దాసరపల్లిలో మాజీ సర్పంచ్ జమృత్ బేగం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జోరు వానలో పెన్షన్ దారులకు అందజేశారు. రెవెన్యూ విఆర్ఓ చెన్నకేశవులు సచివాలయ ఉద్యోగులు ఇంటింటా పింఛన్లను పంపిణీ చేయడంపై ఇద్దరూ వికలాంగులు ఒంటరి మహిళలు ఆనందం వ్యక్తం వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొవురుపల్లి పంచాయతీలో ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ఆధ్వర్యంలో శనివారం వేకువజామునే పింఛన్ల పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ భరోసా కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు సచివాలయం ఉద్యోగులు ద్వారా పించన్ నగదు అందజేశారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు శనివారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి పాల్గొన్నారు. విఆర్ఓ శ్రీనివాసులురెడ్డి, సచివాలయ ఉద్యోగులు వెంకటేష్, మహిళా పోలీస్ తదితరులున్నారు.

తుపాన్ ప్రభావంపై అధికారుల సూచనలు

నిరంతర పర్యవేక్షణలో సిబ్బంది : ఆర్‌డిఒ పావని



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తుపాను ప్రకటనతో శుక్రవారం నుండి ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులను అప్రమత్తం చేస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని ఆత్మకూరు ఆర్‌డిఒ పావని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలతో తుపాన్ నేపథ్యంలో ఆత్మకూరు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అలాగే ప్రతి మండలంలోని తహశీల్దార్ కార్యాలయల వద్ద ఆత్మకూరులో మున్సిపల్ కార్యాలయం, ఆర్‌డిఒ కార్యాలయంలో తుపాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని లోతట్టు ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి తుపాన్ షెల్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు కూడా భారీ వర్షం కారణంగా అప్రమత్తంగా ఉంటూ పరిసరాలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ జాగ్రత్తగా ఉండాలని అవసరమైతే వెంటనే రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. తుపాన్ ప్రభావం తగ్గే వరకు రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల్లోనే ఉంటూ నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. డివిజన్ పరిధిలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని ఎవరు కూడా ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆర్‌డిఒ తెలిపారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఫెంగల్ తుపానుతో మున్సిపల్ పరిధిలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలో పలు వీధులను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో తుపాన్ ప్రభావం ఎక్కువ పట్టణ ప్రజలు పలు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. పట్టణంలో ఎక్కడ మంచినీటి, పారిశుధ్యం పనులు ఆటంకం లేకుండా జాగ్రత్త తీసుకోవాలని శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు.


ప్రజాశక్తి-సంగం : సర్కిల్ కార్యాలయంలో తుపాన్‌పై సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుపాన్‌పై లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు పడనున్న కారణంగా ప్రజలు వాగులు, నదుల వద్దకు వెళ్లకుండా జాగ్రతలు పాటించాలని తెలిపారు. సహాయక చర్యల కోసం పోలీస్‌లు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. వర్షాల సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ.రాజేష్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రస్తుతం కురుస్తున్న ఫెంగల్ తుపాన్‌తో వరి పైరులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి ఆంజనేయనాయక్ రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండల పరిధిలోని వరి సాగు పంటలను పరిశీలించి రైతులకు మండలంలో ముందుగా వేసిన వరి కోత దశలో రబీలో వేసిన వరి పిలక దశలో ఉన్నాయని వాటి రక్షణ చర్యలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు పొలంలో ముంపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపి వరినారు నాటిన తర్వాత పిలకపెట్టే దశలో మూడు రోజులు వరకు ఆకులు పూర్తిగా నీట మునిగిన కూడా తర్వాత నీటిని తీసివేసినచో మొక్క నిలదొక్కుకునే అవకాశం ఉందన్నారు. మూడు రోజుల కంటే ఎక్కువ రోజులు నీట మునిగినచో మొక్క పాచ్చి పోయే అవకాశం ఉందని ఎకరానికి 25 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ ఎరువులను పై పాటుగా వేయాలన్నారు.


ప్రజాశక్తి-విడవలూరు : ఫెంగల్ తుపాన్ కారణంగా భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో కోవూరు నియోజకవర్గం ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. లోతట్టు ప్రాంతాల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అవసరమైతే సహాయక కార్యక్రమాలలో పాల్గొనేందుకోసం స్థానిక టిడిపి నాయకులు సన్నద్ధంగా కావాలని ఎంఎల్‌ఎ ప్రశాంతి రెడ్డి కోరారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



ప్రజాశక్తి-బిట్రగుంట : భారీ వర్షాల నేపథ్యంలో బోగోలు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ తుపాన్ తీవ్రత పట్ల అవగాహన కలిగియుండి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, తుపాను సమయంలో తీవ్రమైన పెనుగాలులు ఇచ్చే అవకాశం పిడుగులు పడే ప్రమాదం ఉంది కాబట్టి ఎవరు కూడా ఇల్లు విడిచి బయటకు రావద్దని, పశువుల కాపరులు, రైతులు పొలాలకు వెళ్లొద్దని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు తుపాను షెల్టర్లలో ఉండాలని వారికి కావలసిన సదుపాయాలను ప్రభుత్వ అధికారులు చూసుకుంటారని తెలిపారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న తహశీల్దారు చంద్రశేఖర్

ప్రజాశక్తి-విడవలూరు : ఫెంగల్ తుపాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ చంద్రశేఖర్ ప్రజలకు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెంగల్ తుపాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో విడవలూరు మండలంలో సహాయక చర్యల ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచి, పరిస్థితు లను బట్టి సహాయక చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగ కుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో వంకలు, వాగులు ప్రవహించే, లోతట్టు ప్రాంతంలో నివసించే ప్రజలను అప్రమత్తం చేసామన్నారు నదులు, వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు మరియు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో సురక్షితంగా ఉండేలా రెవెన్యూ అధికారులతో కలిసి సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. గాలులు వీస్తున్న కారణంగా పాత ఇండ్లు, రేకుల షెడ్డులు, ఇళ్ల మొదలగు వాటిని గుర్తించి అక్కడ నివసించే వారిని అప్రమత్తం చేసి వారికి కావాల్సిన కనీస సదుపాయాలను కల్పించాలని ఆదేశాలు. అధికారులను ఆయన ఆదేశాలు జారీ చేశారు.

క్రీడాకారిణికి 'తూమాటి' సహకారం



క్రీడాకారిణి అర్చనతో కుటుంబసభ్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జాతీయస్థాయి కుస్తీ క్రీడా పోటీలకు ఎంపికైన మండలంలోని నల్లపరెడ్డిపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారిణి అర్చనకు బట్టేపాడు ఎంపిటిసి తమ పూర్తి సహకారాన్ని అందించారు. జాతీయ కుస్తీ పోటీలకు హాజరయ్యేందుకు అయ్యే ఖర్చులు మొత్తం భరిస్తానని క్రీడాకారిణికి హామీనిచ్చారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణపతకం సాధించారని, జాతీయస్థాయి పోటీలకు హాజరయ్యేందుకు అర్చనకు సహకారం అందిస్తున్నామని, అర్చన జాతీయస్థాయిలో కూడా చక్కటి ప్రతిభ కనబరచాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. దాంతో అర్చన తల్లిదండ్రులు ఎంపిటిసి తూమాటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



ఆర్థికసాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

రూ.30వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నిత్యాన్నదాత, సాంబశివ ఛారిటబుల్ ట్రస్టు అధినేత కంచి పరమేశ్వరరెడ్డి తన దాతృత్వాన్ని కొనసాగిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు తమ ట్రస్టు ద్వారా రూ.30వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం ట్రస్టు సభ్యుల ద్వారా అందజేశారు. మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన ఒంగోలు సరస్వతి, 13వ వార్డుకు చెందిన పాటూరు పెంచలయ్య, 19వ వార్డుకు చెందిన శిలి పెంచలయ్యలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున అందజేశారు. ఈ సందర్భంగా సహాయం పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న తమకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేసి తమను ఆదుకున్నారని, జీవితాంతం గుర్తు పెట్టుకుంటామన్నారు. ట్రస్టు సభ్యులు కుడుముల సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

గాది సుబ్బారెడ్డికి నివాళులు



ప్రజాశక్తి-కోవూరు

ప్రజానాట్య మండలి సీనియర్ కళాకారుడు, దర్శకులు గాది సుబ్బారెడ్డి మరణం తీరని లోటు అని ఆయనకు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి పునర్నిర్మాణం జరిగిన కాలం నుండి నేటి వరకు ప్రజాకళలను ప్రదర్శనలు ఇస్తూ, సుందరయ్య చరిత్ర, శ్రీశ్రీ కళాతాత, వేమన, శూద్రతపస్వి, తదితర కళారూపాల ప్రదర్శనలలో పాల్గొన్నారని, నేటి వరకు ఎర్రజెండా కింద నమ్మిన సిద్ధాంతాన్ని వదలకుండా వెనకడుగు వేయకుండా ప్రజాచైతన్యమే ధ్యేయంగా ముందుకు నడిచారని ఆయన తెలంగాణ గుండెపోటుతో హఠాన్మరణానికి చింతిస్తున్నామన్నారు. వారి జీవితం ప్రజానాట్య మండలికి, ప్రజాకళా రంగానికి అంకితం చేశారని వారి మరణం తీరని లోటని వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలుపుతూ వారికి అశ్రు నివాళితో తమ విప్లవ జోహార్లు అర్పించారు.

డాక్టర్లకు సన్మానం





ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని రవి నర్సింగ్ హోమ్‌లో శనివారం జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ.) అధ్యక్షులు డాక్టర్. కె. సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ గోపీకృష్ణ, కోశాధికారి డాక్టర్ పి.శివప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పట్టణ జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఐ.ఎం.ఎ. ఉత్తమ బ్రాంచ్ అవార్డు డాక్టర్ కె.సుబ్బారావుకు, ఉత్తమ కార్యదర్శి అవార్డు డాక్టర్ గోపీకృష్ణకి, ఉత్తమ సమాజ సేవాఅవార్డు డాక్టర్ పి.శివప్రసాద్‌కి వచ్చినందున, ఇటీవల కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ బ్లడ్ డొనేషన్ క్యాంపెయిన్‌లో 1274 యూనిట్స్ సేకరించి ఐఎంఏ నేషనల్ అవార్డు కూడా అందుకున్న శుభ సందర్భంగా, వారిని కావలి పట్టణ జెవివి శాలువాలతో, పూల బొకేతో సత్కరించినట్లు తెలియజేశారు. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ జాతీయ, రాష్ట్ర అవార్డులు సాధించడమనేది కావలి పట్టణ డాక్టర్లు, యావన్మంది ప్రజలు గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి ఉపాధ్యక్షులు కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, జె.వి.వి. సంయుక్త కార్యదర్శులు గుణశిల. శివయ్య, గాదిరెడ్డి.మురళీకృష్ణ, జె.వి.వి. కార్యవర్గ సభ్యులు కె.జాన్, ఎం.మాల్యాద్రి, షేక్. జమీర్, పి.వి.ఎస్. సుధాకర్, మునిశెట్టి. జమున, అలహరి.బాబూరావు, తదితరులున్నారు.

గండ్లవీడులో సీడ్‌బాల్స్ కార్యక్రమం



సీడ్‌బాల్స్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని గండ్లవీడు గ్రామంలో శనివారం ఎస్ఎన్ఐఆర్‌డి సంస్థ, ఎఫ్ఇఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల అభివృద్ధిలో భాగంగా సీడ్ బాల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గండ్లవీడు సర్పంచ్ మామూడూరు నరసింహులు ఆధ్వర్యంలో యువి ఎఎస్ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 5వేల సీడ్‌బాల్స్ చల్లారు. కార్యక్రమంలో ఎస్ఎన్ఐఆర్ డిసంస్థ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బి నాగార్జున, కమ్యూనిటీ ఆర్గనైజర్ రాజేంద్రప్రసాద్, ఆదినారాయణ, కేశవ నారాయణ, శ్యామల పాలగొన్నారు.

ఎస్‌టి కాలనీలో డిఇ విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని ఎస్‌టి కాలనీ లో శనివారం ఉదయగిరి హౌసింగ్ డిఇ మీరా, ఎఇ రామకృష్ణమూర్తి పక్కా గృహాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు 2016-17, 2017-18 సంవత్సరాలలో పది మందికి పేదలకు పక్కా గృహాలు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరు య్యాయని ఆ గృహాలు ఏ స్థితిలో ఉన్నాయో అన్ని పరిశీలన వచ్చినట్లు వారు తెలిపారు. వర్క్ ఇన్స్పెక్టర్ హరివర్ధన్ రెడ్డి, చెన్న రాయుడు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మహిమ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థలో డాక్టర్ పద్మజ దత్తత తీసుకున్న 8 ఏళ్ల చిన్నారి మహిమ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.పద్మజ చిన్నారికి రెండు జతలు నూతన వస్త్రాలు ఇచ్చారు. సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థులందరి సమక్షంలో చిన్నారి మహిమకు సంస్థ అధ్యక్షులు జి.సురేంద్ర ఘనంగా పుట్టినరోజు నిర్వహించారు. చిన్నారి చేత కేక్ కటింగ్ చేయించి పిల్లలందరికీ పంచిపెట్టారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని రామాపురం, జి.కొండారెడ్డి పల్లి గ్రామాలలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు సమాచార హక్కు చట్టం ఉద్దేశాలు పాటించాల్సిన విధానాలు, దరఖాస్తు నమోదు పద్ధతులను తెలియజేశారు. అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడం కోసం, అవినీతిని అరికట్టడం కోసం, ప్రభుత్వం వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండటం కోసం, సమాచారంలో పారదర్శకత పాటించడానికి ఈ చట్టం అమలులో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగాలుతో పాటు వాటినుండి ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానూ నిధులు పొందుతున్న అధికార యంత్రాంగాలు ఈ చట్ట పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ చట్టం ద్వారా సమాచారం కోసం దరఖాస్తుదారులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తుకు గ్రామస్థాయి సమస్యలకు రుసుము ఉచితం, మండలస్థాయి సంస్థలకు రూ.5, జిల్లాస్థాయి కేంద్రస్థాయి సంస్థలకు రూ.10 రుసుమును ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారా లేదా బ్యాంక్ చెక్ లేదా డిడి లేదా చలానా రూపంలో చెల్లించాలని తెలిపారు. కార్యక్రమంలో జి.కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకటేశ్వర్లు, హరినాథ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

విఆర్ఓ నియామకం

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని చౌటభీమవరం గ్రామంలో ఐదు నెలలుగా విఆర్ఓ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఆత్మకూరు ఆర్‌డిఒ పావని స్పందించారు. ఖాళీగా ఉన్న విఆర్ఓ పోస్టు పరిపాలన సౌలభ్యం కోసం ప్రస్తుతం కొండమీద కొండూరు విఆర్ఓగా పనిచేస్తున్న వి.ప్రసాద్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామానికి సంబంధించిన పూర్తి రికార్డులను తీసుకోవాల్సిందిగా విఆర్ఓను తహశీల్దారు ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

వీక్షణం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల ప్రచార సభల్లో టిడిపి అధినాయకత్వం రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే విద్యుత్తు ఛార్జీలు పెంపుదల ఉండదని, వైసిపి ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై మోపిన ఆర్థిక భారాలను ఉపసంహరిస్తామంటూ ఆర్భాటంగా చేసిన హామీలను విస్మరించి అధనంగా స్మార్టు మీటర్లును ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యలపై ప్రజలు ఆందోళన చేస్తున్నా ప్పటికీ టిడిపి ప్రభుత్వం పట్టించుకోకుండా టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మరోసారి విద్యుత్తు ఛార్జీలు పెంపుదల చేసి ప్రజలపై మరింత ఆర్థిక భారాలు మోపేందుకు నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ కార్మికులకు ఆరు పనిగంటల విధానం అమలు చేయాలని, వేతనంగా రూ.480 అందజేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు,వ్యవసాయ కార్మిక సంఘాలు, కార్మిక సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాయి. జిల్లా, మండల కేంద్రాల్లో జడివాన కురుస్తున్నా లెక్కచేయకుండా రైతులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. జెడ్‌పి సమావేశంలో పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పనులు చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా అధికారులు పనిచేయాలంటూ తమ వాణిని వినిపించారు. నగర పాలక సంస్థలో ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం కమిషనర్ సూర్యతేజ తనదైన శైలిలో ప్రక్షాళన చేపట్టారు. ఈ క్రమంలో రెవెన్యూ విభాగం కుర్చీలను పట్టుకోని గడిచిన కొన్ని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అనేక మందికి స్థాన ఛలనం కలిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా ఆదేశాలు జారీ చేసిన మరుసటి రోజే తమకు కేటాయించిన విధులకు హాజరు కావాలని ఆదేశించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవల మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నూతన అధికారిని కలిసిన ఐద్వా సంఘం నాయకులు పొదుపు సంఘాల సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వాలు మారిన తరువాత ప్రభుత్వాలు ప్రయి వేట్ కళశాలలకు విద్యార్థుల ఫీజులు చెల్లింపుల్లో బకాయిలు ఉండటంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేయ కుండా, క్లాసులకు హాజరు కానివ్వకుండా అడ్డుకుంటే ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారు. ఫెంగల్ తుపాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి జి.కృష్ణకాంత్ హెచ్చరికలు జారీ చేశారు. ఫెంగల్ తుపాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో జిల్లా పోలీసు సబ్ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో సహాయక చర్యల ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచి, పరిస్థితులను బట్టి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఎస్‌పి ఆదేశించారు. పోలీసుశాఖ, రెవెన్యూ, ఇతరశాఖల సమన్వయంతో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకున్నారు. వర్షాల దృష్ట్యా ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది 24-7 అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

In The Court of the III Addl. District Judge : Nellore.
E.P. No. 64 / 2023
Arbitration Case No. 2/2022

M/s. Shriram City Union Finance Ltd., Branch Office at Nellore-2. Rep.by its GPA. Sri **A.Ramana Reddy** - Award-Holder

Vs

1. Mallavarupu Venu Gopal
2. M.Padmavathi
3. M.Prasad - J.Drs

వేలం ప్రకటన

పై నెంబరున అవార్డు హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు 1వ జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే 06-12-2024దిన ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District,Nellore Registration District, Kovur Sub-Registration District Kovur Mandal, Padugupadu Grama Panchayati, Padugupadu Village, Sy.No. 241/1,242/1,Ward No.1, Inamadugu Road, near to D.No.1-470, Out of 33.25 Ankanams and in it Northern Side 16.25 ankanams of vacant land bounded on: (This site Comprision Survey No.242/1C) **East :** Road, **West :** Land of M.Prasad, **North :** Land of Giddaluru Lakshmi Kanthamma, **South :** Property of M.Prasad, Within this 16.25 ankanamas or 130 sq.yds of Vacant Land with all easementary rights and appurtenant therein.

DHR Value of Rs.35,00,000/-
Field Assistant Value of Rs.35,00,000/-
Market Value of Rs.4,94,000/-

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

CHANGE OF NAME

I, DEVIREDDY SURENDRA (Old Name) S/o DEVIREDDY PATTABHIRAMI REDDY, Residing at Plot No. 563, D.No.23-4-101, Kings Court Avenue, VIP Block, Opp to Reliance Trendz, Magunta Layout, Nellore, SPSR Nellore Dt, AP-524004. I have changed my name as **DEVIREDDY SURENDRA REDDY** (New Name) S/o.DEVIREDDY PATTABHIRAMI REDDY.

శ్రీ మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: కావలి.
హెచ్.ఎం.ఒ.పి.నెం. 23 / 2024

బిట్వీన్:
నేతగాని శిరీష ఉరఫ్ మోడేగుంట రోజారాణి,
W/o **మోడేగుంట ప్రకాశం,** కావలి. - పిటిషనర్
వర్సెస్
మోడేగుంట ప్రకాశం, S/o **దాసు,** - రెస్పాండెంట్

పేపర్ ప్రకటన ద్వారా రెస్పాండెంట్ కు నోటీసు

శ్రీ మోడేగుంట ప్రకాశం, S/o **దాసు,**
వాచ్ మెన్, సౌత్ ఇండియన్ మాల్,
మద్రాస్ బస్టాండ్ దగ్గర, నెల్లూరుటౌన్.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా. అనువారికి,

పై తెలిపిన కేసులో మీ భార్య మీ నుండి విడాకులు పొందుటకు కేసు వేసినది. మీరు కోర్టు నోటీసులు తీసుకొనకుండా తప్పించుకొనుట వలన పేపరు ప్రకటన ద్వారా నోటీసును కోర్టు వారు జారీ చేసినారు. కావున మీరు **తే16-12-2024దిన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు కు హాజరు కావలెను. లేని యెడల పై తెలిపిన కేసులో మీ పరోక్షమున తీర్మానం చేయగలరు.

వాయిదా తేది : 16-12-202

(కోర్టు ఉత్తర్వుల మేరకు)
ఇట్లు,
ఎస్.గోపయ్య,
యం.బాబూరావు
పిటిషనర్, తరుపు న్యాయవాదులు, కావలి.

IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
I.A.No. 4 of 2023
IN
A.S.No.121 of 2023

Between:
1. Chennareddi Madhusudhana Reddy (Died)
2. Chennareddi Sasi Kumari, W/o Late **Chennareddi Madhusudhana Reddy,** aged about 55 years, Residing at Flat No.F2, Krishna Sai Enclave, Saraswathi Nagar, Dharga Metta, Nellore, SPSR Nellore District, A.P.
- Petitioners / Appellants / Claim Petitioners

AND

1. M/s. Gowra Leasing & Finance Ltd., a company incorporated under Indian Companies Act, 1956, Having its regd. Office at No.501, 5th floor, Gowra Grand, behind Gowra Plaza, 1-8-384, S.P. Road, Begumpeta, Secunderabad, Rep. by its General Manager, Finance **Alamuru Venkata Ramakrishna Rao,** S/o Late **A.V.S.P. Ramarao,** Hindu, Aged about 53 yrs, R/o Plot No.75-A, Avanthinagar Colony, Bashirbagh, Hyderabad

2. M/s. Vijaya Hospital, A partnership firm Having its registered office at D.No.1-68-1, MIG -10/2, Sector-II, MVP Colony, Visakhapatnam, Rep. by partner **Dr.Penumalli Dayakara Reddy,** S/o **Venkatareddy,**

3. Dr.Penumalli Dayakara Reddy, S/o **Venkatareddy,** D.No.1-68-1, MIG -10/2, Sector-II, MVP Colony, Visakhapatnam.

4. Dr.T.Sujatha, W/o **Dayakara Reddy,** D.No.1-68-1, MIG-10/2, Sector-11, MVP Colony, Visakhapatnam.

To,
M/s. Vijaya Hospital, A partnership firm Having its registered office at D.No.1-68-1, MIG-102, Sector-II, MVP Colony, Visakhapatnam, Rep. by partner **Dr.Penumalli Dayakara Reddy,** S/o **Venkatareddy** - 2nd Respondent
Dr.T.Sujatha, W/o Dayakara Reddy, D.No.1-68-1, MIG-10/2, Sector-11, MVP Colony Visakhapatnam. - 2th Respondent

Take Notice that the above named Petitioners filed the above A.S.121/2023 and I.A. No.4/2023 therein before the Hon'ble High Court of A.P. for setting aside the Order dated 31-01-2020 in E.A.No.33/2015 in E.P. No.1/2013 of the I Additional District Court, Visakhapatnam, and the matter will be listed in the next few weeks for your appearance and counter. Therefore, you are hereby required to appear before the Hon'ble High Court either in person or through duly instructed Advocate on the date the matter is listed at 10.30 A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

S.V.S.S. Siva Ram
Advocate, Visakhapatnam
Cell: 97032 69996